रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. १०-००
Price Rs.10-00
మూల్యము : రూ. 10-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ
भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं २. | नई दिल्ली | बुधवार | ९ सेप्टंबर, २०२० | भाद्रपद | खण्ड २८ |
| No.2 | New Delhi | Wednesday | 9 September, 2020 | Bhadrapada | Vol. 28 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 9 సెప్టెంబర్, 2020 | భాద్రపద | సంపుటము 28 |


MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 6th August, 2020

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Suits Valuation Act, 1887 [Act No.7 of 1887], (2) The Provisional Collection of Taxes Act, 1931 [Act No.16 of 1931], (3) The Central Boards of Revenue Act, 1963 [Act No.54 of 1963], (4) The Infant Milk Substitutes, Feeding Bottles and Infant Foods (Regulation of Production, Supply and Distribution) Act, 1992 [Act No.41 of 1992], (5) The Right of Children to Free and Compulsory Education Act, 2009 [Act No.35 of 2009] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) దావాల మదింపు చట్టము, 1887 (1887లోని 7వ చట్టము), (2) పన్నుల తాత్కాలిక వసూలు చట్టము, 1931 (1931లోని 16వ చట్టము), (3) కేంద్ర రెవెన్యూ బోర్డుల చట్టము, 1963 (1963లోని 54వ చట్టము), (4) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు మరియు పసిపిల్లల ఆహారముల (ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీల క్రమబద్ధీకరణ) చట్టము, 1992 (1992లోని 41వ చట్టము), (5) ఉచిత మరియు నిర్బంధ విద్య కొరకైన బాలల హక్కు చట్టము, 2009 (2009లోని 35వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కేంద్ర రెవెన్యూ బోర్డుల చట్టము, 1963

## (1963లోని 54వ చట్టము)

**(30 డిసెంబరు, 1963)**

**ప్రత్యక్ష పన్నులకును, [1][పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్]లకును, విడి విడిగా రెవెన్యూ బోర్డులను ఏర్పాటు చేయుటకును మరియు సదరు బోర్డులకు అధికారములను ఒసగుటకు మరియు కర్తవ్యములను విధించుటకై కొన్ని శాసనములను సవరించుటకైన చట్టము.**

భారత గణ రాజ్యము యొక్క పదునాల్గవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును కేంద్ర రెవెన్యూ బోర్డుల చట్టము, 1963 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన[2] అమలులోనికి రావలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరబడిననే తప్ప,-

(ఎ) "బోర్డు" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన కేంద్ర ప్రత్యక్షపన్నుల బోర్డు, లేక [3][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు] అని అర్థము.

(బి) "కేంద్ర రెవెన్యూ బోర్డు" అనగా కేంద్ర రెవెన్యూ బోర్డు చట్టము, 1924 (1924లోని 4వ చట్టము) క్రింద ఏర్పాటుచేయబడిన కేంద్ర రెవెన్యూ బోర్డు అని అర్థము.

(సి) "ప్రత్యక్ష పన్ను" అనగా,-

(1) ఈ క్రింది విధముగా విధించబడుదగు ఏదేని సుంకము లేదా ప్రభారముగా చేయబడదగు పన్ను-

(i) ఎస్టేటు సుంకపు చట్టము, 1953 (1953లోని 34వది);

(ii) సంపద పన్ను చట్టము, 1957 (1957లోని 27వది);

(iii) వ్యయపు పన్ను చట్టము, 1957 (1957లోని 29వది);

(iv) బహుమతి పన్ను చట్టము, 1958 (1958లోని 18వది);

(v) ఆదాయ పన్ను చట్టము, 1961 (1961లోని 43వది);

---

1. "ఎక్సైజు మరియు కస్టమ్స్" (29-3-2018 నుండి)లకు బదులుగా 2018లోని 13వ చట్టము యొక్క 160వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.
2. 1వ తేదీ జనవరి, 1964, 1963, డిసెంబరు 30వ తేదీగల అధిసూచన నెం.ఎస్.ఓ.3606 ద్వారా ఉంచబడినది. భారత రాజ పత్రము అసాధారణ భాగము II, 3(ii) పరిచ్ఛేదము.
3. "ఎక్సైజు మరియు కస్టమ్స్ కేంద్రబోర్డు" (29-3-2018 నుండి), అనుపదబంధమునకు బదులుగా 2018లోని 13వ చట్టపు 160వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.

(vi) అధిక లాభముల పన్ను చట్టము, 1963 (1963లోని 14వది); [1]***

[2][(vii) వడ్డీ పన్ను చట్టము, 1974 (1974లోని 45వది); [3]***]

[4][(viii) హోటల్ - రశీదుల పన్ను చట్టము, 1980 (1980లోని 54వది); [5]***]

[6][(ix) వ్యయపు పన్ను చట్టము, 1987 (1987లోని 35వది); [7]***]

[8][(x) నల్లధనము (వెల్లడిచేయని విదేశీ ఆదాయము మరియు సంపదలు) మరియు పన్ను విధింపు చట్టము, 2015 (2015లోని 22వది); మరియు]

(2) కేంద్ర ప్రభుత్వముచే అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ప్రత్యక్ష పన్నుగా ప్రఖ్యానించబడు ఏదేని ఇతర సుంకము లేక పన్ను.

ప్రత్యక్ష పన్నుల కొరకును, [9][పరోక్షపన్నులు మరియు కస్టమ్స్] కొరకును విడివిడిగ కేంద్ర బోర్డుల ఏర్పాటు.

3. (1) కేంద్ర ప్రభుత్వము, కేంద్ర రెవెన్యూ బోర్డ్ స్థానే, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు మరియు [10][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు] అని పిలువబడు రెండు వేరువేరు రెవెన్యూ బోర్డులను ఏర్పాటుచేయవలెను. మరియు అట్టి ప్రతియొక బోర్డు కేంద్ర ప్రభుత్వ నియంత్రణకు లోబడి కేంద్ర ప్రభుత్వముచేగాని లేక ఏదేని శాసనము ద్వారా గాని దాని క్రిందగాని ఆ బోర్డుకు అప్పగించబడిన అధికారములను వినియోగించవలెను. మరియు ఆ కర్తవ్యములను నిర్వర్తించవలెను.

(2) ప్రతియొక బోర్డు [11][ఏడుగురికి మించకుండ] కేంద్ర ప్రభుత్వము సబబని తలచునంత మంది నియమించబడిన వ్యక్తులతో కూడియుండవలెను.

బోర్డు యొక్క ప్రక్రియ.

4. (1) ప్రతియొక బోర్డుచే జరుపబడవలసిన కార్యకలాపమును క్రమబద్ధము చేయు నిమిత్తము కేంద్ర ప్రభుత్వము నియమములను చేయవచ్చును. మరియు అట్టి నియమములననుసరించి ఈయబడిన ప్రతి ఉత్తరువు లేక చేయబడిన ప్రతి కార్యము సందర్భానుసారముగ ఆ బోర్డు యొక్క ఉత్తరువు లేక కార్యముగానే భావింపబడవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతియొక నియమము అది చేయబడిన తరువాత వీలైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో, అది అధివేశనములోనున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచబడవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని వెనువెంటనే వచ్చు రెండు అనుక్రమ అధివేశనములలోగాని

---

1. 1974లోని 45వ చట్టము యొక్క 30వ పరిచ్ఛేదము ద్వారా "మరియు" అను పదము వదిలివేయబడినది (23-9-1974 నుండి).
2. 30వ పరిచ్ఛేదము అదే చట్టము ద్వారా 23-9-1974 నుండి చొప్పించబడినది.
3. "మరియు" అను పదము 1980లోని 54వ చట్టపు 37వ పరిచ్ఛేదము ద్వారా (9-12-1980 నుండి) వదిలివేయబడినది.
4. 37వ పరిచ్ఛేదము అదే చట్టము ద్వారా (9-12-1980 నుండి) చొప్పించబడినది.
5. 1987లోని 35వ చట్టపు 33వ పరిచ్ఛేదము ద్వారా "మరియు" అను పదము (1-11-1987 నుండి) వదిలివేయబడినది.
6. అదే చట్టము 33వ పరిచ్ఛేదము ద్వారా (1-11-1987 నుండి) చొప్పించబడినది.
7. 2015లోని 22వ చట్టపు 87వ పరిచ్ఛేదము ద్వారా "మరియు" అను పదము (1-4-2016 నుండి) వదిలివేయబడినది.
8. అదే చట్టము 87వ పరిచ్ఛేదము ద్వారా (1-4-2016 నుండి) చొప్పించబడినది.
9. "ఎక్సైజు మరియు కస్టమ్స్" అను పదబంధమునకు బదులుగా (29-3-2018 నుండి) 2018లోని 13వ చట్టపు 160వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.
10. "కేంద్ర ఎక్సైజు మరియు కస్టమ్స్ బోర్డు" అను పదబంధమునకు బదులుగా (29-3-2018 నుండి) అదే చట్టము 160వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.
11. "మరియు ఐదుకు మించకుండా" అను పదబందమునకు బదులుగా (21-6-1978 నుండి) 1978లోని 25వ చట్టపు 27వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.

చేరియుండవచ్చును. మరియు అట్లు అది ఉంచబడిన అధివేశనము ముగియు లోపల లేదా దాని అవ్యవహితానంతరము వచ్చు అధివేశనములోనైనను ఉభయ సదనములు ఆ నియమములో ఏవేని మార్పులను చేయుటకు అంగీకరించినచో, లేక ఉభయ సదనములు ఆ నియమము చేయబడరాదని అంగీకరించినచో, సందర్భానుసారముగ ఆ నియమము అట్టి మార్పు చేయబడిన రూపములో మాత్రమే అమలు ప్రభావము కలిగియుండవలెను లేదా సందర్భానుసారము ప్రభావరహితమైనదగును. అయినప్పటికిని, అట్టి మార్పు లేదా రద్దు అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని యొక్క శాసనమాన్యతకైనను భంగము కలుగరాదు.

కొన్ని అధి శాసనముల సవరణ.

5. (1) ఎస్టేటు సుంకపు చట్టము, 1953 (1953లోని 34వది), సంపద పన్ను చట్టము, 1957 (1957లోని 27వది), వ్యయపు పన్ను చట్టము, 1957 (1957లోని 29వది) బహుమతి పన్ను చట్టము, 1958 (1958లోని 18వది), ఆదాయ పన్ను చట్టము, 1961 (1961లోని 43వది), మరియు అధిక లాభముల పన్ను చట్టము, 1963 (1963లోని 14వది) లలో "కేంద్ర రెవెన్యూ బోర్డు చట్టము, 1924 క్రింద ఏర్పాటు చేయబడిన కేంద్ర రెవెన్యూ బోర్డు (1924లోని 4వది)" లేక "కేంద్ర రెవెన్యూ బోర్డు" అను పదములు మరియు అంకెలు ఎక్కడ వచ్చినను వాటికి బదులుగ "కేంద్ర రెవెన్యూ బోర్డుల చట్టము, 1963 క్రింద ఏర్పాటు చేయబడిన కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు" అను పదములు మరియు అంకెలు ఉంచబడవలెను.

(2) కేంద్ర ఎక్సైజ్ మరియు ఉప్పు చట్టము, 1944 (1944లోని 1వది)లోను మరియు కస్టమ్స్ చట్టము, 1962 (1962లోని 52వది)లోను కేంద్ర రెవెన్యూ బోర్డు చట్టము, 1924 క్రింద ఏర్పాటు చేయబడిన కేంద్ర రెవెన్యూ బోర్డు (1924లోని 4వది) లేక "కేంద్ర రెవెన్యూ బోర్డు" అను పదములు మరియు అంకెలు ఎక్కడ వచ్చినను వాటికి బదులుగా "కేంద్ర రెవెన్యూ బోర్డుల చట్టము, 1963 క్రింద ఏర్పాటు చేయబడిన [1][కేంద్ర పరోక్షపన్నులు మరియు కస్టమ్స్ బోర్డు] అను పదములు మరియు అంకెలు ఉంచబడవలెను.

(3) ఏదేని ఇతర అధిశాసనము ద్వారా లేదా దాని క్రింద కేంద్ర రెవెన్యూ బోర్డుకు అప్పగించబడిన కృత్యములు,-

(ఎ) అట్టి కృత్యములు ప్రత్యక్ష పన్నులకు సంబంధించినవైనచో, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుచే నిర్వర్తింపజేయబడవలెను; మరియు

(బి) అట్టి కృత్యములు ఏదేని ఇతర విషయమునకు సంబంధించిన వైనచో, అవి కేంద్ర ప్రభుత్వముచే కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుకు అప్పగించబడిన వైనవే తప్ప, [1][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు]చే నిర్వర్తింపజేయబడవలెను.

---

1. "కేంద్ర ఎక్సైజు మరియు కస్టమ్స్ బోర్డు" అను పదబంధమునకు బదులుగా (29-3-2018 నుండి) అదే చట్టము 160వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.

కొన్ని చర్యల బదిలీ.

6. (1) ఈ చట్టము ప్రారంభ తేదీన కేంద్ర రెవెన్యూ బోర్డు సమక్షమున, పెండింగులో ఉన్న ప్రతి చర్య–

(ఎ) అది ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన చర్యయైనచో, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుకు బదిలీ చేయబడినదైయుండవలెను; మరియు

(బి) ఏదేని ఇతర సందర్భములో [1][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు]కు బదిలీచేయబడినదై యుండవలెను.

(2) ఏదేని చర్య, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుకు బదిలీచేయబడి యుండవలెనా లేక [1][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు]కు బదిలీచేయబడి యుండవలెనా అను ప్రశ్న ఉత్పన్నమైనచో, అది కేంద్ర ప్రభుత్వమునకు నిర్దేశించబడవలెను దానిపై దాని నిర్ణయము అంతిమమై యుండవలెను.

(3) కేంద్ర రెవెన్యూ బోర్డు పక్షకారుగ ఉండి, ఈ చట్టము ప్రారంభ తేదీన పెండింగులో ఉన్న ఏదేని శాసనిక చర్యలో,–

(ఎ) అది ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన చర్యయైనచో, అది కేంద్ర రెవెన్యూ బోర్డుకు బదులుగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుకు సమర్పించబడినట్లు భావించబడవలెను; మరియు

(బి) ఆ చర్య ఏదేని ఇతర విషయమునకు సంబంధించినదైనచో, అది కేంద్ర రెవెన్యూ బోర్డుకు బదులుగా [1][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు]కు సమర్పించబడినట్లు భావించబడవలెను.

చిక్కులను తొలగించుటకు అధికారము.

7. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ఈ చట్టపు ప్రయోజనములకు అసంగతముగ లేకుండ అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా కేంద్ర ప్రభుత్వము ఆ చిక్కును తొలగించుటకు ఆవశ్యకమని లేక సముచితమని తమకు తోచునట్టి నిబంధనలను చేయవచ్చును.

(2) ఈ చట్టము ప్రారంభమైన తేదీకి పూర్వముకాని తేదీ నుండి గతకాలిక ప్రభావము కలిగియుండునట్లు, ఉపపరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువు చేయబడవచ్చును.

రద్దు మరియు వ్యావృత్తి.

8. (1) కేంద్ర రెవెన్యూ బోర్డు చట్టము, 1924 (1924లోని 4వది) ఇందుమూలముగ రద్దు చేయబడినది.

---

1. "కేంద్ర ఎక్సైజు మరియు కస్టమ్స్ బోర్డు" (29-3-2018 నుండి), అను పదబంధమునకు బదులుగా 2018లోని 13వ చట్టపు 160వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.

(2) ఏదేని శాసనము క్రింద కేంద్ర రెవెన్యూ బోర్డుచే చేయడిన ఏదేని నియామకము, పన్ను నిర్ధారణ, లేక (న్యాయ సదృశమైన ఉత్తరువుతో సహా) చేయబడిన ఉత్తరువు, లేక నియమము, లేక మంజూరు చేయబడిన మినహాయింపు, అనుమోదము లేక గుర్తింపు, లేక - జారీచేయబడిన ఏదేని నోటీసు, అధిసూచన లేక ఆదేశము, లేక అనుదేశము, లేక - విధింపబడిన ఏదేని సుంకము, లేక విధించబడిన శాస్తి లేక జరిమానా లేక అధినిర్ణయింపబడిన అధిహరణ, లేక విహితపరచబడిన ఏదేని ప్రరూపము, లేక - చేయబడిన మరేదైన పనికి లేక తీసికొనబడిన చర్యకు, ఉపపరిచ్ఛేదము (1) లోనిదేదియు భంగము కలిగించరాదు. మరియు ఏదేని అట్టి నియామకము పన్ను నిర్ధారణ, ఉత్తరువు, నియమము, మినహాయింపు, అనుమోదము, గుర్తింపు, నోటీసు, అధిసూచన, ఆదేశము, అనుదేశము, సుంకము, శాస్తి, జరిమానా, అధిహరణ, ప్రరూపము, పని లేక చర్య, సందర్భానుసారముగ కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డుచేగాని [1][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు]చేగాని చేయబడినట్లు, మంజూరు చేయబడినట్లు, జారీచేయబడినట్లు విధింపబడినట్లు, చేయబడినట్లు, అధినిర్ణయింపబడినట్లు, విహితపరచబడినట్లు చేయబడినట్లు, లేక తీసికొనబడినట్లు భావించబడవలెను; మరియు సంబంధిత బోర్డుచే అది పునరీక్షించబడిననే తప్ప, ఉపసంహరించబడిననే తప్ప లేక త్రోసిపుచ్చబడిననే తప్ప, మరియు అట్లు చేయబడునంత వరకు అమలునందు కొనసాగవలెను.

---

1. "కేంద్ర ఎక్సైజు మరియు కస్టమ్స్ బోర్డు" (29-3-2018 నుండి). అను పదబంధమునకు బదులుగా 2018లోని 13వ చట్టపు 160వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.